149) పాడి

ప|| వేఱొకభావనలేల వీనితో బెనగనేల| తూఱినందే హరిగూర్చి తుదగంటగాక||

**********************************************************************************************************



**********************************************************************************************************

చ|| చూచేకన్నుల నేమీ జూడకుండవచ్చునా| చూచినందెల్లా హరి జూచుటగాక|
వేచినవీనుల నేమీ వినకుండవచ్చునా| కాచి యవే హరికథగా వింటగాక||
చ|| కోరేటిచవుల జిహ్వ గోరకుండవచ్చునా| కోరినచవుల హరి గూర్చుటగాక|
ఆరీతిబారేమనసు అడచగవచ్చునా| ఆరితేరి అన్నిటాను హరి గంటగాక||
చ|| వొడలు మోచినదేహి వోమకుండవచ్చునా| వొడలు శ్రీహరిదనే వోముటగాక|
బడినే శ్రీవేంకటేశు బాసివుండవచ్చునా| యెడయ కందె సుఖియించుటగాక||